మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి



# సోమవారం నుండి మండల స్థాయి ప్రజావాణి

## - కలెక్టర్ విజయేందిర బోయి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలన్న ఉద్దేశంతో వచ్చే సోమవారం నుండిమండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా, మండల స్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలోనే ఫిర్యాదులు పరిష్కరించడం వల్ల లబ్ధిదారులకు వెంటనే ప్రయోజనం కలుగుతుందన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ప్రజావాణికి మండల స్థాయి అధికారులతో పాటు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సైతం హాజరుకావాలని ఆదేశించారు. అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఫిర్యాదులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి



తక్షణమే పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో ఫ పరిష్కారం కాకపోతే, 15రోజుల తర్వాత జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి రావాలని కోరారు. ఫిర్యాదులను ఆన్లైన్లో సైతం ఏర్పాటు చేసి ప్రతి ఫిర్యాదుకు ఒక ఐడి నెంబర్ ఇవ్వాలని చెప్పారు. ప్రజావాణి అనంతరం అదే రోజు సాయంత్రం సమ్మిళిత సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు సైతం మండల స్థాయి ప్రజావాణి పై దృష్టి సారించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పరిష్కారం నిమిత్తం మంత్రులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యుల నుంచి వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ,ఇప్పటివరకు స్వీకరించిన వాటిపై తీసుకున్న చర్యలపై నివేదికల సమర్పించాలని చెప్పారు. ప్రతినెల 1 వ తేదీన గ్రామ ఆరోగ్య ,పారిశుద్ధ్య, పౌష్టికాహార దినోత్సవాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని,గ్రామస్థాయి సిబ్బంది మొదలుకొని అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.రెగ్యులర్గా ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతిశుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాలను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ పెంచాలని, అలాగే బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే యూనిట్ల గ్రౌండింగ్ సైతం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పెంచాలని చెప్పారు.అనంతరం భూగర్భ జలాల వెలికితీత నియమాలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డిఓ నవీన్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

## హామీలు అమలు చేయలేకే..

# హైడ్రా పేరుతో డైవర్ట్ పాలిటిక్స్

## - మహబూబ్‌నగర్ ఎంపి డీకే అరుణ



కోస్గి మేజర్ న్యూస్: ఆరు గ్యారంటీల అమలు చేతకాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా పేరుతో డై వర్ట్ పాలిటిక్స్ చేస్తున్నాడని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆరోపించారు. సోమవారం కోస్గి పట్టణంలో బీజేపీ కార్యాలయానికి ప్రారంభించిన ఆమె మాట్లాడారు. అదే విధంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనతో తెలంగాణ ప్రజలు మోసపోయారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ మాదిరిగానే అరకొర హామీలు అమలు చేస్తూ ప్రజల్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందన్నారు. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని, మహిళలకు 2500,4000 పెన్షన్,సైతం అమలు చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. హామీల అమలులో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని అన్నారు.రోజుకో బ్యానర్ ఐటమ్స్ తో డబ్బా కొట్టుకుంటు పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. హైడ్రా పేరుతో డైవర్ట్ పాలిటిక్స్ ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక హైడ్రా పేరుతో కాంగ్రెస్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తోందని అన్నారు. హైడ్రా ను తెచ్చింది పేద మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెట్టేందుకా అని అన్నారు. నాలుగూ రాష్ట్రాల్లో ఎన్నికలకు డబ్బులు సరడేందుకే రాష్ట్రంలో హైడ్రా కొనసాగుతుందన్నారు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పెదలు ఇళ్ళు కూల్చాడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమా అని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పేరుతో దేవాదాయ భూములు లాక్కుంటున్నారని అన్నారు. అభివృద్ధి జరగాలంటే ఈ ప్రాంతానికి ఏం కావాలో ఆది తీసుకురావాలి తప్ప పేదలను ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. కొడంగల్ అభివృద్ధి పేరుతో నిరుపేదల భూములు ఫార్మా సిటీ కోసం బలవంతంగా లాక్కుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఫార్మా కంపెనీలు జనావాసాలకు దూరంగా పెడితే బాగుంటుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ నిర్మాణం కోసం కేంద్రం 1200 కోట్లు కేంద్రం నిధులు ఇచ్చిందన్నారు.50వేల ఎకరాలు కొడంగల్, 50 వేల వేల ఎకరాలు నారాయణపేటలోని సాగుకు నీళ్లు ఇచేలా కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పతకం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు లిఫ్ట్ పేరుతో పాలమూరు రంగారెడ్డికి కొత్త డిపిఆర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పగడకుల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు బీడీల శ్రీకాంత్,పున్నం చంద్ లాహోటి,బంటు రమేష్, కోటకొండ రాము, అంజయ్య,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పేరు గొప్ప... ఊరు దిబ్బ..!

- పేరుకు మాత్రమే బిఎల్ఓలు గత రెండేళ్లుగా వెట్టి చాకిరి
- 2022 నుండి వనపర్తి డివిజన్‌లో అందని గౌరవ వేతనాలు
- కలెక్టరేట్ నుండి చెల్లించామని చెబుతున్న అధికారులు
- అయోమయంలో అంగన్వాడి టీచర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేరుకు బిఎల్ఓలు పని మాత్రం వెట్టి చాకిరి.. ఓ పక్క అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మరో పక్క బిఎల్వోలుగా ఎన్నికల విధుల్లో ఓటరు జాబితాను ఎప్పటికప్పుడు సిద్ధం చేయడం.. అంగన్వాడి టీచర్లకు తలకు మించిన భారంగా మారింది.. అంగన్వాడి కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తే ఐసిడిఎస్ అధికారుల చర్యలు ఒక పక్క అయితే... మరో పక్క ఓటరు జాబితాలో సవరణలు కొత్త ఓటర్ల నమోదు నమోదు చేయాలని రెవెన్యూ అధికారుల ఒత్తిడితో అంగన్వాడి టీచర్లు తల పట్టుకునే పరిస్థితి నెల కొంది... ఇదంతా ఇలా ఉంటే అంగన్వాడీ టీచర్లు బిఎల్వోలుగా విధులు నిర్వహిస్తున్నందుకుగాను ప్రభుత్వం 2022 వరకు నెలకు 250 రూపాయలు చెల్లించేది 2022 నుండి అది కాస్త 500కు పెంచింది కానీ 2022 నుండి ప్రభుత్వం వనపర్తి డివిజన్‌లో దాదాపు 300 మందికి పైగా ఉన్న అంగన్వాడి టీచర్లకు బిఎల్వోలుగా విధులు నిర్వహించినందుకు గాను ఇచ్చే 500 గౌరవ వేతనం ఇవ్వకపోవడంతో అంగన్వాడీ టీచర్ లు ఇటీవల వనపర్తి కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు.. వనపర్తి కలెక్టరేట్ ఏవో మాట్లాడుతూ.. 2022 నుండి బిఎల్ఓ లకు చెల్లించాల్సిన గౌరవ వేతనం చెల్లించామని పేర్కొనడంతో అంగన్వాడీ టీచర్లు అయోమయంలో పడ్డారు.. 2022 సంవత్సరం మొదలుకొని ఇప్పటివరకు ఒక్కో అంగన్వాడి టీచర్ (%దీూా%) కు ప్రభుత్వం 15 వేల రూపాయల గౌరవ వేతనం చెల్లించాల్సి ఉండగా.. కేవలం 3500 మాత్రమే ఇప్పటికి చెల్లించిందని బిఎల్వోలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు తెలిపారు. బి ఎల్ ఓ లకు చెల్లించాల్సిన గౌరవితనం వెంటనే చెల్లించండి. నారాయణమ్మ మంగంపల్లి అంగన్వాడీ టీచర్ వనపర్తి డివిజన్లో బిఎల్వోలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం ఇవ్వాల్సిన 15 వేల రూపాయల గౌరవ వేతనం వెంటనే చెల్లించి తమను ఆదుకోవాలని మంగంపల్లి అంగన్వాడి

మిగతా 2లో

# రోడ్డుకు 30 రోజుల్లో మోక్షం

- నేషనల్ హైవే అథారిటీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే
- వెంటనే చర్యలు తీసుకుంటామన్న అధికారులు
- త్వరలో తీరనున్న జడ్చర్లవాసుల కష్టాలు



**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** జడ్చర్లవాసులకు సంకటంగా మారిన సిగ్నల్ గడ్డ రోడ్డు సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తామని నేషనల్ హైవే ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ విషయం గురించి తాను హైవే అథారిటీ అధికారులతో ప్రత్యేకంగా కలిసి సిగ్నల్ గడ్డ రోడ్డు గురించి ఫిర్యాదు చేసానని చెప్పారు. జాతీయ రహదారి నెంబర్ 167 నిర్మాణ పనుల్లో భాగంగా జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్ గడ్డ ప్రాంతంలో వంతెనతో పాటుగా రోడ్డును నిర్మిస్తున్నారు. అయితే ఈ నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ ఉదాసీనత, రైల్వే శాఖ నుంచి కొన్ని క్లియరెన్స్ లు రావాల్సి ఉండటం లాంటి వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం సంవత్సరాల తరబడిగా కొనసాగుతోంది. పనులను కొంత కాలం చేసిన గుత్తేదారు వివిధ కారణాలను చూపుతూ నిర్మాణ పనులను చాలా కాలంగా నిలిపివేయడంతో ఏళ్ల తరబడిగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణపనుల్లో భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగడంతో పాటుగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ప్రత్యేకించి వర్షాల కారణంగా ఈ రోడ్డు గుంతల్లో బురద పేరుకుపోవడంతో ఆ ప్రాంతంలో ప్రజలు తిరగడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఈ విషయం గురించి ప్రజలు ఫిర్యాదులు చేసినా ఆయన పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అనిరుధ్ రెడ్డి సోమవారం నేషనల్ హైవే అథారిటీ

మిగతా 2లో

## పేరు గొప్ప... ఊరు దిబ్బ..!

(మొదటి పేజీ తరువాయి)

టీచర్ నారాయణమ్మ ప్రభుత్వాన్ని కోరారు.. గత రెండు సంవత్సరాలుగా ఎన్నికల విధుల్లో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పనిచేస్తున్నామని అయినా తమకు మొక్కుబడిగా ఇచ్చే గౌరవితనం ఇవ్వకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి ఓటరు జాబితా సవరణ చేసేందుకే మర్చిపోయారా నా ఖర్చులకు ఇబ్బందులు ఉన్నాయని ఆమె తెలిపారు కలెక్టరేట్లో అధికారులకు ఇటీవల వినతిపత్రం ఇవ్వగా ఇప్పటికే మంజూరు చేశామని చెప్పడం జరిగిందని బిఎల్ఓల గౌరవితనంపై అధికారులు స్పందించి వెంటనే మంజూరు చేసి న్యాయం చేయాలని ఆమె కోరారు.

## రోడ్డుకు 30 రోజుల్లో మోక్షం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు ఈ రోడ్డు గురించి ఫిర్యాదు చేసారు. నేషనల్ హైవే అథారిటీ రీజనల్ హెడ్ కృష్ణ ప్రసాద్ కు జడ్చర్ల సిగ్నల్ గడ్డ రోడ్డు దుస్థితిని, ఈ విషయంలో కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యాన్ని గురించి ఫిర్యాదు చేసారు. ప్రస్తుతం సిగ్నల్ గడ్డ రోడ్డు దుస్థితికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను కూడా ఆయనకు చూపించారు. ఈ విషయంగా స్పందించిన ఆర్ఓ కృష్ణ ప్రసాద్ దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటామని, 30 రోజుల్లోపుగా సిగ్నల్ గడ్డలో బీటీ రోడ్డు వేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అనిరుధ్ రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు. హైవే అధికారులు హామీ ఇచ్చిన విధంగానే నెల రోజుల్లో సిగ్నల్ గడ్డ రోడ్డు సమస్య పరిష్కారమౌతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. అధికారులు చెప్పిన గడువు లోపుగా సమస్య పరిష్కారం కాకపోతే ఈ విషయాన్ని తాను మరింత సీరియస్ గా తీసుకొని సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సమస్యలతో మరికల్ కూరగాయల మార్కెట్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే రైతు బజార్ సంత కూరగాయల వ్యాపారాస్తులకు అనేక విధాలుగా సమస్యల వలయంలో ఉన్నది. మరికల్ బస్టాండ్ ఎదురుగా సర్వే నెంబర్ 1లో గత కొన్ని సంవత్సరాల కిందట అప్పటి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదగా మరికల్ మార్కెట్ యార్డ్ కోసం ప్రారంభోత్సవం చేశారు. ఇంతవరకు మార్కెట్ యార్డ్ నిర్మించబడలేదు. వానకాలం వస్తే మరికల్ సంత బురదమయంగా, చిత్తడి చిత్తడిగా ఉండడంతో అటు అమ్మకం దారులు, కొనుగోలుదారులు, వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. టై బజార్ గుత్తా దారుడు కూరగాయలు వ్యాపారాస్తుల దగ్గర నుండి టై బజార్ వసూల్ చేయడంతో రైతు బజార్ మార్కెట్లో వారికి కనీస వసతులు తాగడానికి నీళ్లు కూడా కూడా ఏర్పాటు చేయడం లేదా అని తెలిపారు. ఇప్పటికైనా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి మరికల్ మార్కెట్ యార్డ్ ను నిర్మించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరం పాటుపడదాం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం అని సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణ సాగర్ పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న తాళ్ళచెరువు పై వనపర్తి మున్సిపల్ శాఖ తరపున గత సంవత్సరం చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని వనపర్తి పట్టణానికి చెందిన గొర్ల కాపర్లు రోజువారీగా మేకలకు చెరువు కట్టపై ఉన్న చెట్లను కొట్టి మేపుతుండగా గుర్తించిన పర్యావరణ ప్రేమికుడు కృష్ణ సాగర్ చెట్ల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వారికి తెలిపి వారి చేత మొక్కలను తెప్పించి చెట్లను నరికేసిన స్థలాల్లోనే మొక్కలు నాటించడం జరిగిందని ఇలాంటి పనులు ఎక్కడ కూడా చేయొద్దని వారికి సూచించారు అనంతరం వారికి చీర్ల గోవర్ధన్ సాగర్ ,లక్ష్మణ యాదవ్ చేతుల మీదగా బాల పీర్ , లోకేష్ లను శాలువతోనా ఘనంగా సత్కరించడం జరిగింది. గొర్ల యజమాని బాల పీర్ మాట్లాడుతూ చెట్ల వల్ల కలిగే ప్రయోజనాలు మాకు వివరించిన కృష్ణసాగర్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో చిలుక కుమార్, ఎలక్ట్రిషన్ వెంకటేష్ సాగర్, లక్ష్మణ్ యాదవ్, లోకేష్ బాలపిరు, పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ పోస్టుల నియామకాల అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి

## - ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో ఉన్న పలు సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందించిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ వనపర్తి జిల్లాలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ రేవల్లి, వీపనగండ్ల, ఖిల్లా ఘనపూర్, ఆత్మకూర్ మండలాల్లో ఆయాలుగా పనిచేస్తున్న వారికి కనీస కాస్మోటిక్స్ (ఆప్రాన్, బ్లౌజ్, సబ్బులు),గత ఆరు నెలలుగా జీతాలు వెంకటయ్య ఏజెన్సీ వారు అందించడం లేదని, గతంలో ఇచ్చిన జీతాలు కూడా 12093/- రూపాయల గాను 9000/-రూపాయలే వేతనంగా చెల్లిస్తూ వారి పొట్టకొడుతూ వారి శ్రమకు తగ్గ ఫలితం అందించడం లేదని వారిపై చర్యలు తీసుకుని ఆ ఏజెన్సీ ని రద్దు చేయాలని, అలాగే భారతి ప్రవేట్ లిమిటెడ్ ఏజెన్సీకి మెడికల్ కాలేజ్ అప్పగించిన 73 ఔట్సోర్సింగ్ పోస్టుల నియామకాల అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ యొక్క నోటిఫికేషన్ పై మెడికల్ కాలేజీ యాజమాన్యాన్ని భారతీ ఏజెన్సీ వారిని అడిగితే ఎలాంటి సమాచారం అందించకుండా, నామమాత్రపు పేపర్ ప్రకటన చేసి నిరుద్యోగుల ప్రాణాలతో చెలగాటం మాడుతూ అక్రమ నియామకాలు చేపడుతున్నారని దీనిపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ ధర్మసభాస్ పార్టీ వారు డిమాండ్ చేశరు. వనపర్తి పట్టణ కేంద్రంలో గల గాంధీ చౌక్ ప్రాంతంలో ప్రయాణికులు మరుగుదొడ్లు లేక తీవ్రమైన అవస్థలు పడుతున్నారని దీనిపై కలెక్టర్ స్పందించి అక్కడ సులబ్ కాంప్లెక్స్ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి ప్రజల అవస్థలు తీర్చాలని మనవి చేస్తు పలు సమస్యలపై ధర్మ సమాజ్ పార్టీ శ్రేణులు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆంజనేయులు,అశోక్,మన్యం, బలరాం,కురుమయ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఓల సమస్యలను పరిశీలించి, పరిష్కారం చూపాలంటూ కలెక్టర్‌కు వినతి



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక పని ఒత్తిడితో సతమతమ వుతున్నామని ఏఈఓ ల సమస్యల పరిష్కరించే దిశగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి వెంటనే సమస్యలను పరిశీలించి, పరిష్కారం చూపవలసిందిగా, క్షేత్రస్థాయిలో వ్యవసాయ సహాయకులను నియమించవల సిందిగా సోమవారం జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ను కలిసి వినతి అందించారు. గత 7 సం,,లుగా క్షేత్ర స్థాయిలో ఎలాంటి సదుపాయలు కల్పించకుండా శాఖా పరమైన పనులతో పాటు అదనముగా ఇతర శాఖల విధులను నిర్వర్తిస్తూ తీవ్రమైన పని భారంతో ఒత్తిడికి లోనవుతున్నామని ఎన్నో సందర్భాలలో అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిస్కారం జరగలేదు దీనికి తోడు ప్రస్తుతం వ్యవసాయ శాఖ చేపట్టబోతున్న డిజిటల్ పంటల సర్వేలో క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ పంటల నమోదు చెయ్యడం ఏఈఓ లకు ప్రాణాపాయ పరిస్థితులు మరియు మహిళా ఏఈఓ లకు భద్రతాపరమైన సమస్యలు , వికలాంగులకు , వయస్సు పైబడిన ఉద్యోగులకు అనేక ఇబ్బందులతో కూడుకుని ఉన్నదని తెలిపారు. వివిధ అంశాలపై కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని ఏఈఓ లందరూ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలోని మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ కార్యక్రమాన్ని జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్ సభ్యత్వ నమోదు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి,అనేక సంక్షేమ పథకాలు ,ప్రజలకు ఇంటింటికి చేరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్తలు కంకణ బదులై కృషి చేయాలన్నారు. దేశం కోసం ధర్మం కోసం బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ ,వార్డు సభ్యులు గెలుపే లక్ష్యంగా ప్రతి బూత్ స్థాయిలో సభ్యత్వం చేసే బాధ్యత బూత్ అధ్యక్షులు తీసుకోవాలని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. మోడీనేతృత్వంలో అసాధ్యం కానీ పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచానికే దేశాని ఆదర్శవంతంగా నిలిపిన ఘనత ప్రధానమంత్రినరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జిల్లా నాయకులు మజ్జిగ సురేష్,మండల అధ్యక్షులు శ్రీనివాసులు , ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, నారాయణ బట్, డీకే కిష్టప్ప,జెగ్గిలి ఉషెన్నప్ప, నరసింహ చారి, శంకరప్ప, జనార్ధన్, అజిత్ దీక్షితులు, సచిన్ బట్, మహిళలు,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకీ ఎయిడ్స్ పై అవగాన నిర్వహణ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సోమవారం ఆర్ వి ఎం మీటింగ్ హాల్ లో జిల్లాలోని 83 పాఠశాలలకు చెందిన 8, 9వ తరగతి చదువుతున్న కౌమర దశలోని విద్యార్థిని, విద్యార్థులు, సంబంధిత బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పోస్టర్ కాంపిటీషన్ మరియు హెచ్ఐవి-ఎయిడ్స్ లపై నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, కౌమార దశలోనే మంచి అలవాట్లను అలవర్చుకున్నప్పుడు, చెడు ప్రవర్తనలకు దూరంగా ఉండగలిగినప్పుడు మాత్రమే ఈ దీర్ఘకాల హెచ్ఐవి మరియు ఎయిడ్స్ రోగాలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించి భవిష్యత్తులో వారిని ఈ చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచేందుకు జిల్లా విద్యాశాఖ అనునిత్యం తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటుందని దీనికి ఉపాధ్యాయులు కూడా ముఖ్యంగా జీవశాస్త్ర ఉపాధ్యాయులు సహకారం అందించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మెడికల్ డిపార్ట్మెంట్ నుంచి హాజరైన ఎయిడ్స్ మరియు హెచ్ఐవి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీశైలం మాట్లాడుతూ విద్యార్థులు హెచ్ఐవి , ఎయిడ్స్ పట్ల ఏ రకమైన జాగ్రత్తలు తీసుకోవాలో, మంచి క్రమశిక్షణతో కూడిన విలువలను ఎలా పెంపొందించుకోవాలో తెలియజేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి మంచి నడవడిక ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు. పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్స్‌లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి మరియు ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు.డి. మొదటి బహుమతి గీతిక కేజీబీవీ రాజాపూర్, ద్వితీయ బహుమతి-అర్చన జెడ్పిహెచ్ఎస్ అడ్డాకల్ లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాసులు , ఆర్పీలు నరసింహులు గౌడ్, సరిత అదేవిధంగా మెడికల్ సిబ్బంది శ్రీనివాసమూర్తి, వై ఎస్ నాయుడు మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన గురుకుల విద్యార్థులు



**మదనాపురం( కొత్తకోట) మేజర్ న్యూస్:** కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుతున్న ఇద్దరు బాలికలు రాష్ట్రస్థాయి క్రీడల్లో చక్కటి ప్రతిభను కనపరిచిన కే. నందిని %శ్రీ దీఅజూఎ% మరియు జి. లక్ష్మి 10 వ తరగతి రాష్ట్రస్థాయి హ్యాండ్ వాల్ మరియు టార్గెట్ బాల్ పోటీలలో మొదటి స్థానం సంపాదించడం జరిగింది. అందుకు గాను స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ కె .మాధవి మాట్లాడుతూ కొత్తకోట నుండి రాష్ట్ర స్థాయి దాక వెళ్లి చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు ఇంకా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని అందుకు నా సహకారం మీకు ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పీడి.స్వప్న పిఇటి. భారతి కళాశాల యాజమాన్యం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ఎరుకల కులస్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

## - పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతి
## - నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొడ్ల రాజు



**లింగాల, మేజర్‌న్యూస్:** అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న ఎరుకల కులస్థుల అభ్యున్నతికి ప్రభుత్వపరంగా కృషి చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొడ్ల రాజు కోరారు. సోమవారం హైదరాబాదులోని ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాబి వృద్ధి శాఖ మంత్రి సీతక్కను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ పదవిని, నామినేటెడ్ పదవులను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికే కృషి చేసిన ఎరుకల వారికే అప్పగించా లని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అన్ని రంగాలలో వెనక పాటుతనానికి గురైన ఎరుకల లబ్ధి చేకూర్చే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు. కులవృత్తు లనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఎరుకల అభివృద్ధికి, అభ్యున్న తికి దోహదపడాలన్నారు. ఏకలవ్య (ఎరుకల) కార్పొరేషన్ 500 కోట్లతో ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఎరుకుల వారికి ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. విద్యార్థులకు కె.జి నుండి పీ.జి వరకు ఇంగ్లీష్ మీడియంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి చదువు కోడానికి అవకాశం కల్పించాల న్నారు.ఈత చెట్టుపై ఆధారపడి జీవించే ఎరుకుల వారికీ 45 ఎండ్లకే ఆసరా పింఛన్ వర్తింప జేయాల న్నారు.బ్యాంకుతో సంబంధం లేకుండా ప్రతి ఎరుకుల కుటుంబానికి 10 లక్షల ఋణ సౌకర్యం కల్పించా లన్నారు. చదువు కున్న యువతి, యువకులు ఉపాధి అవకాశాలు కల్పించా లన్నారు. ప్రత్యామ్నాయం చూపకుండా పందుల్ని చంపకూడ దన్నారు. పారిశ్రామికంగా ఎదుగు తున్న వారికీ రాయితీలు కల్పిస్తూ ప్రోత్సాహం కల్పించాలన్నారు. ఎరుకల (ఏకలవ్య) ఎంఫెర్మెంట్ స్కీంను ద్వారా పందులు పెంపకం దారులకు భూములు కేటాయించి షెడ్లను నిర్మించి మార్కెట్ సౌకర్యం కల్పించా లని కోరారు. ప్రతి ఏరుకుల కుటుంబానికి 3 ఎకరాల భూమి, ఇందిరమ్మ ఇండ్లు, 35 కిలోల రేషన్ బియ్యం ఇవ్వాల న్నారు. ప్రతి మండల కేంద్రంలో ఏరుకుల కమ్యూనిటీ హాల్, ఏకలవ్యుడి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న ఏరుకుల నిరుద్యోగులకు ప్రత్యేక హాస్టల్ వసతి, ఉచిత భోదన, భోజన వసతి సౌకర్యం కల్పించాలని కోరారు.విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ఏరుకుల వారికీ మొదట ప్రాధాన్యత కల్పించి ఆదు కోవాలన్నారు. ఎరుకుల వారిపై దాడుల్ని అరికట్టాల్సిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీని పగడ్బందిగా అమలు చేయాలన్నారు .గ్రామాల్లో చెరువు గట్లపై ప్రభుత్వ భూముల్లో ఈత వనాలు పెంచి వాటిపై ఎరుకుల వారికీ కూడా హక్కులు కల్పించి, మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పునారలోచన చేయాలి

## - తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు ఉంచాలి
## - నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేయడంతో పాటు దేశ స్వతంత్ర పోరాటంలో తనదైన పాత్ర పోషించి తెలుగు భాషాభిమానుల అభిమానం చురగొన్న దివంగత పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయం నుండి తొలగించడం బాధాకరమని ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీకి శ్రీరాములు పేరును ఉంచాలని నాగర్ కర్నూల్ ఆర్యవైశ్య మహాసభ నాయకుడు ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆదేశాల మేరకు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు బాదావత్ సంతోష్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు పేరును తొలగించకుండా చూడాలన్నారు సురవరం ప్రతాపరెడ్డి పేరును మరో వ్యవస్థకు పెడితే బాగుంటుందన్నారు తెలుగు రాష్ట్రాల అభిమానం స్వతంత్ర సమరయోధుల మన్ననలను అందుకున్న గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు ప్రభుత్వం ఆర్యవైశ్యుల కోరికను మన్నించి యధాతత స్థితిని కొనసాగించాలని మిడిదొడ్డి శ్యాంసుందర్, బచ్చు రామకృష్ణ లు కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు చంద్రకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కోశాధికారి శివ జగదీశ్వర్ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, బిళ్ళ కంటే రవికుమార్, నాయకులు హరిబాబు కొండూరు గోవర్ధన్, రాధాకృష్ణ, గంధం ప్రసాద్, మిడిదొడ్డి శేఖర్, ఆకుతోట మధుమోహన్ దీవి నారాయణఆకుతోట మధుమోహన్, ద నారాయణ,, రమేష్, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ప్రసాదం అపవిత్రం చేసిన దుండగులను శిక్షించాలి

## - అమరచింతలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన, రాస్తారోకో



**అమరచింత, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం అపవిత్రం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అమరచింత మున్సిపాలిటీలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. అమరచింత పట్టణంలోని బిజెపి జండా కట్ట నుంచి ప్రధాన రహదారి వెంబడి కొత్త బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. పాత బస్టాండ్ సమీపంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. హిందూ ఐక్యవేదిక నాయకులు మేరువ రాజు,క్యామ భాస్కర్, గురు స్వామి మాకం నరసింహులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి, కుళ్ళిన ఎముకల నూనెతో, జంతువులకు కొవ్వు పదార్థాలను ఉపయోగించి తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం తయారుచేసిన దుండగులను కఠినంగా చర్చించాలని డిమాండ్ చేశారు. ఇందు మనోభావాలను దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వ తిరుమల తిరుపతి పాలకమండలి పవిత్రమైన తిరుమల తిరుపతిని అపవిత్రం చేస్తూ అన్యమతస్తుల ప్రోత్సాహంతో లడ్డు ప్రసాదం అపవిత్రం చేశారని వారు ఆందోళన చెందారు. హిందూ దేవాలయాల్లో అన్యమతస్తుల పెత్తనాన్ని నివారించాలని వారు డిమాండ్ చేశారు. తిరుపతి లడ్డును అపవిత్రం చేసిన దుండగులను కచ్చితంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. హిందూ ఐక్యవేదిక నాయకులు అశోక్ కుమార్, గురు స్వామి మేడం కృష్ణయ్య, ఎర్ర సత్య నారాయణ, సిద్దు రాములు, రాకేష్ శెట్టి, విజయ్ యాదవ్, అనిల్ కుమార్, తిరుమల సత్యనారాయణ, పబ్బతి వెంకటస్వామి, వడ్ల గోపాల్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బధిరుల దినోత్సవం పై అవగాహన

## - పిల్లలు ఆన్లైన్లో గేములు ఆడకుండా వాటిని నిరోధించాలి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరం నందు నిర్వహించిన అంతర్జాతీయ బధిరుల దినోత్సవం పై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ మాట్లాడుతూ, జిల్లాలోని అందరూ ఏఎన్ఎంల ఉద్దేశించి, ప్రపంచంలో దాదాపు 9.9% మంది వినికిడి లోపంతో బాధపడుతున్నారని, వీరిలో 51.2% మంది 60 ఏళ్ల వయస్సులో ఉన్నారన్నారు. అందువల్ల, ఆ కుటుంబాలకు సైన్ లెర్నింగ్ మద్దతును అందించడానికి సేవలు తప్పనిసరిగా అందించడానికి సిద్ధంగా ఉండాలని, తద్వారా వారు తమ జాతీయ భాషలను నేర్చుకోగలరని కోరారు. ఈ అంతర్జాతీయ బధిరుల వారోత్సవం ని పాటించేందుకు, జిల్లాలో వివిధ కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. అలాగే అన్ని పాఠశాల యందు, కళాశాలల యందు ఈ కార్యక్రమం గురించి అవగాహన కలిగించి వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించి రికార్డు చేసుకుని ఉండాలని తెలిపారు. సాధ్యమైనంతవరకు బ్లూటూత్ ఇయర్ ప్లగ్/ హెడ్ ఫోన్ల వాల్యూమ్ 50 డేసిబల్స్ కు మించని వాటిని వినియోగించాలని తెలిపారు, పిల్లలు ఆన్లైన్ గేమ్స్ ఆడకుండా నిరోధించాలని, సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలని కోరారు, ఈవెంట్ల లో ధ్వనిస్థాయి 100 డిసిబిల్స్ కు మించకుండా చూసుకోవాలన్నారు. వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించిన వెంటనే నిపుణుల దగ్గరికి రెఫర్ చేసి వారి సమస్యను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. నేటి నుండి 29వ తారీకు వరకు నిర్వహించిన కార్యక్రమాలను ఆయుష్మాన్ భారత్ పోర్టల్ నందు అప్లోడు చేయగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఝాన్సీ, మంజుల, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్ కొండా, మహేశ్వర చారి, నర్సింగరావు, జిల్లా డాటా మేనేజర్ వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహా గర్జనను జయప్రదం చేయండి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** ఈ నెల 27న నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ నీ విజయవంతం చేయాలని.ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్షర జూనియర్ కళాశాల కమిటీ ఆధ్యర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచిన రాష్ట్ర విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయట్లేదన్నారు.ఎ˜స్టల్ వసతులు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటిని సొంత భవనాలుగా నిర్మించాలని మరియు పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జిలను 3 వేలకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సుమారు 8 వేల కోట్లకు పైగా విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 27న జరిగే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ప్రదేశం ఇందిరాపార్క్ హైదరాబాదులో జరుగుతుంది. వేలాదిగా విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు,శివ ,రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన పూర్వ విఆర్ఎలు



**వెల్దండ. మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం హయంలో వి ఆర్ ఎ ల సర్దుబాటు లో భాగంగా 55 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వయసు గల టిఆర్ఎస్ కుటుంబాలకు న్యాయం చేయాలని తహసిల్దార్ కార్తీక్ వీ పూర్వపు ఆర్ఏలు సోమవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో దాదాపు .2500 కుటుంబాలు ఉన్నాయని తక్కువ సర్విస్ చేసి ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కోలిపోయి కుటుంబ పోషణ భారంగా మారిందని వారు వినతిలో పేర్కొన్నారు. ఇప్పటికే 600 మంది రిటైర్మెంట్ అయ్యారని వినతిలో తెలిపారు. గ్రామాల్లో చేస్తున్న వేట్టి చాకిరిని గుర్తించి గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయన్నీ ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దృష్టి కి తీసుకవెళ్లి తక్కువ సర్విస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటర్మెంట్ అవుతు రోడ్డున పడుతున్న 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ విఆర్ఏ 2500 మంది స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.

# పీఎం విశ్వకర్మ పథకం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ను కలిసిన దరఖాస్తుదారులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం భాగంగా జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన సీఎం విశ్వకర్మ దరఖాస్తు దారులు నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలిసి జిల్లాలో దాదాపు వెయ్యి మంది వరకు విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకొని దాదాపు ఏడు నెలలు అవుతుందని ఇంతవరకు ఆ పథకం పైన ఎలాంటి సమాచారం వివరణ తెలపడం లేదని అధికారులకు అడిగిన సరైన సమాధానం తెలుపడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ ఇట్టి విషయంపై త్వరలోనే జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం అమలు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అన్నాసాగర్ గ్రామానికి చెందిన గోవిందు, రాములు, వేంకట్రాములు, హన్మంతు, భీమప్ప, రమేష్, ఉన్నారు.

# మాజీ జెడ్పిటిసి పీజే బాబుని సన్మానించిన ఎమ్మెల్యే



**మదనాపురం (కొత్తకోట) మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో మాజీ జెడ్పిటిసి పిజె బాబు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు అధ్యక్షులు గా నియమితులైనందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మండల మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు డా, పిజె బాబును ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సైన్స్ విద్యార్థులు మెడికల్ ఎగ్జిబిషన్ సందర్శన




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ ,పీజీ అటానమస్ కళాశాలలోని జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులు ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ , హాస్పిటల్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన మెడికల్ ఎగ్జిబిషన్ ను సోమవారం సందర్శించారు. ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సైన్స్ విద్యార్థులు వైద్యరంగంలో ఆధునికంగా చోటు చేసుకుంటున్న అభివృద్ధిని, నూతన వైద్య విధానాలను వివిధ విభాగాలకు చెందిన మోడల్స్ ద్వారా విద్యార్థుల్లో నూతన విషయాల పట్ల ఆసక్తి పెరగడంతో వారి నైపుణ్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగపతి డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ శివప్రసాద్, ఎం. వెంకటరమణ మూర్తి, అదిబాతాజ్, యూఎస్. సోనాలి, మల్లేష్ పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ టార్గెట్ బాల్‌కు ఎంపికైన విద్యార్థులు




**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని శ్వేతా విద్యా మందిర్ మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టేట్ లెవెల్ టార్గెట్ బాల్ కు ఏడు మంది విద్యార్థులు ఎంపికైనరని తెలియజేశారు. బాలికల విభాగంలో సుమిత్రా, కేదరేశ్వరీ, అశ్విత, నాగలక్ష్మి, నందిని ఎంపికయ్యారని తెలిపారు. అదేవిధంగా బాలుర విభాగం లో రామ్ చరణ్, శివయ్యలు ఎంపిక అయ్యారని తెలియజేశారు. మండల, జిల్లా స్థాయి నుండి, రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపిక కావడం సంతోషం గా ఉందని తెలిపారు. జాతీయస్థాయి క్రీడలలో ఎంపిక కావాలని ఆయన తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సుహారా, పిఈటి వీరయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ రిఫరీగా ఎంపికైన బాబు నాయక్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేటకు చెందిన క్రీడాకారుడు బాబు నాయక్ జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ రిఫరీగా ఎంపిక చేశారు. అఖిల భారత బాల్ బ్యాడ్మింటన్ సమాఖ్య ప్రదాన కార్యదర్శి వై. రాజారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు అచ్చంపేట మండలంలోని దేవుల తండా కి చెందిన బాబు నాయక్ ను ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 25 నుండి 29వ తేదీ వరకు హర్యానా లోని రోహ్‌తక్‌లో సైనిక్ సీనియర్ సెకండరీ స్కూల్ లో 43వ సబ్ జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లో రిఫరీ హాజరు కానున్నారని అసోసియేషన్ చీఫ్ రిఫరీ రమేష్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదరి బి.బాస్కర్ గౌడ్ తెలిపారు.

## పోషకాహారంతో ఉన్న ఆహారం తీసుకోవాలి : సిడిపిఓ భాగ్యమ్మ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పోషకాహారంతో ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సిడిపిఓ భాగ్యమ్మ తెలిపారు. సోమవారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో పోషణ మాసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ రక్తహీనత పైన అవగాహన కల్పించారు, పిల్లలకు రక్తహీనత రాకుండా అందుబాటులో దొరికేచిరుధాన్యాలు, సజ్జలు, రాగులు, మినుములు, శనిగలు, కందులు, కొర్రలు, ఉలువలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు, చేపలు అన్నీ కలిపి సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు, కిషోర్ బాలికల చేత పోషణ మాసం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఓ రమాదేవి, కల్వకుర్తి సూపర్వైజర్ పద్మావతి, వివిధ మండలాల సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తుకు వెలుగులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- లైంగిక వేధింపుల పై మౌనం వీడండి పోలీస్ సహాయం పొందండి**
**- పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సులో ఎస్సై స్వాతి**



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** బాలికల మంచి భవిష్యత్తు కు వెలుగులు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని మరియు వారు ఏలాంటి వేదింపులకు నిరాదరణకు గురైన బాధిత బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేదింపుల నుండి బయట పాడాలి. సోమవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాలికల పై ఏలాంటి లైంగిక వేదింపులు జరిగిందుకు అష్కారం ఉంది, అలాంటి నిందితుల పై నమోదు అయ్యే పోక్సో కేసులు, వాటి శిక్షలు, తద్వారా భవిష్యత్తు లో వచ్చే జాబ్స్ కోల్పోవడం, స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం, చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు లైంగిక వేదింపులపట్ల చైతన్యం చేయుటకు కోదండాపూర్ ఎస్ఐ స్వాతి ఆద్వర్యంలో కోదండపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సుకు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్సై మాట్లాడుతూ బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని, శ్రద్ధతో ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆ దిశగా కృషి చెయ్యాలని అన్నారు. బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలో ఉండే నిందితులు జైలు శిక్షలు అనుభవించడం తో పాటు భవిష్యత్తు లో వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్ లకు అర్హుతలు కోల్పోతారని, అలగే పెళ్లి సంబంధాల సమయంలో సమాజంలో వారి పై చెడు అభిప్రాయం ఉంటుందని అన్నారు. తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా పెట్టాలని, ఎవరితో స్నేహం చేస్తున్నారు వారు ఏలాంటి చెడు అలవాట్లకు అలవాటు అవుతున్నారు అనే విషయాలు గమనించాలని, తల్లీ దండ్రులు పిల్లలతో రోజు మాట్లాడుతూ వారి సమస్యలనూ ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వల్ల బాలికలు తమ సమస్యలనూ స్వేచ్ఛగా చెప్పేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులకు అవసరం మేరకు మొబైల్స్ వాడాలని దుర్వినియోగం చేయొద్దని, చెడు వ్యసనాలకు అలవాటు అయి విద్యార్థులు బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని సూచించారు. బాలికలు లేదా మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే సంబంధిత పోలీస్ లేదా షి టీం నం 8712670312లేదా డయల్ 100 కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు ఆక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలియజేశారు. జిల్లా లో బాలికలు, మహిళల పై జరిగే నేరాల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది, అయ కేసులలో నిందితులుగా ఉన్నా వారికి తప్పకుండా శిక్షలు పడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేషనల్ కరాటే టోర్నీలో ఉజెఫ్ షరీఫ్ కు గ్రాండ్ చాంపియన్ షిప్

**- అభినందించిన టీజీఎంఎఫ్ సి చైర్మెన్ ఉబెదుల్ల కొత్వాల్**





**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కు చెందిన ఉజెఫ్ షరీఫ్ఆదివారం జరిగిన నేషనల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్ లో కింగ్ షోటోకాన్ కరాటే దూ ఇండియా విద్యార్థి ఉజేఫ్ షరీఫ్ ప్రతిభచాటాడు. ఓపెన్ కటా విభాగంలో ఉజేఫ్ షరీఫ్ బంగారు పతకం సాధించడంతోపాటు గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించాడు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వాల్ సోమవారం జిల్లా కేంద్రంలో ఉజేఫ్ షరీఫ్ ను అభినందించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే టోర్నీలో విద్యార్థి గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించడం గర్వంగా ఉందన్నారు. కింగ్ ఫోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో విద్యార్థులు అంతర్జాతీయ, జాతీయ కరాటే టోర్నీల్లో పతకాలు సాధిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జహంగీర్ పాషా ఖాద్రీని ప్రత్యేకంగా అభినందించారు. కింగ్ షోటోకాన్ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రఫిక్ పటేల్ .తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను పర్మినెంట్ చేయాలి : మున్సిపల్ కమిషనర్ కు కార్మికుల వినతి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్యకు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ,ఉపాధ్యక్షులు కేశవులు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన చలో కలెక్టరేట్ ఆఫీస్ ధర్నా కార్యక్రమం ఉందని, అలాగే అక్టోబర్ 8వ తేదీన చలో హైదరాబాద్ సీడీఎంఎ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కొత్త పిఆర్సి లో కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, కార్మికులందరికీ 8 గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సమస్యలపైన గత ఆగస్టు నెలలో 20 రోజులు న్యాయంగా, శాంతియుతంగా, దశల వారి ఆందోళన,పోరాట, ధర్నాలు,కార్యక్రమాలు చేసినప్పటికీ కమిషనర్ కక్షపూరితంగా కార్మికుల వేతనాలు కటింగ్ చేశారని, ఎలక్ట్రిషన్ ఆకుల వెంకటేష్ ను విధుల నుండి తొలగించారని ఆగస్టు నెల జీతం కూడా 5000 రూపాయలు తక్కువగా చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక స్థానిక సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు సత్తయ్య , మున్సిపల్ కమిటీ సభ్యులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# గర్భిణీలు బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవాలి : డాక్టర్ ఏంజెల్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గర్భిణీలు సరైన సమయంలో బలవర్ధకమైన పోషకాహారం తీసుకున్నట్లయితే తల్లి బిడ్డ క్షేమముగా ఉండి సాధారణ ప్రసవం జరుగుతుందని డాక్టర్ ఏంజెల్ గర్భిణీ స్త్రీలకు తెలిపారు. సోమవారం ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సంగాల సెంటర్ లోని గర్భిణీ స్త్రీలను డాక్టర్ ఏంజెల్ పరీక్షించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సకాలంలో తీసుకోవాల్సిన పరీక్షలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేసుకునేందుకు వారికి అవగాహన కల్పించారు. మొదటిసారి గర్భం ధరించిన గర్భిణీ స్త్రీలను ప్రత్యేకంగా పరీక్షించారు. అదేవిధంగా కాన్పు కాన్పుకు మధ్య ఎడమ ఉండి, కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించే విధంగా తెలియజేశారు. రక్తహీనతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కాన్పు సమయంలో లేదా అత్యవసర సమయాల్లో 108 వాహనాన్ని, జిల్లా ఆసుపత్రికి పరీక్షల కోసం వెళ్లేందుకు 102 వాహనాన్ని వినియోగించుకోవాలని గర్భిణీ స్త్రీలకు అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి డాక్టర్ అశోక్ రెడ్డి, సూపర్వైజర్, విజయభాస్కర్, ఏఎన్ఎం రాధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామకంఠం భూమికి రైతుబంధు నిలిపివేయాలి : నక్ష బాట కబ్జాపై ఫిర్యాదు



**వెల్దండ. మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామంలో గ్రామ కంఠం భూమికి రైతుబంధును నిలిపివేయాలని, అలాగే నక్షబాట కబ్జాపై గ్రామస్తులు సోమవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్. ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి . ఎస్సై కురుమూర్తి లకు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రభుత్వమే పట్టా పొలాన్ని కొనుగోలు చేసి ప్లాట్ చేసి ప్రజలకు అందజేశారని అట్టి భూమి కి నేటికీ రైతుబంధు అందుతుందని ఆ రైతుబంధును వెంటనే నిలిపివేయాలని వినతిలో కోరారు. అలాగే గ్రామంలో కబ్జా గురైన లక్ష బాట నుండి దారి ఏర్పాటు చేయాలని వారు వినతిలో పేర్కొన్నారు. గ్రామంలో తీవ్ర గందరగోళ పరిస్థితులు ఉన్నాయని అధికారులు చొరవ చూపి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకముందే గ్రామ సమస్యల తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణ పూర్తి చేయాలి : తహసిల్దార్ కార్తీక్ కుమార్



**వెల్దండ మేజర్ న్యూస్ :** గ్రామస్థాయిలో బూతు లెవల్ అధికారులు ఓటర్ జాబితాలో తప్పులును వెంటనే పూర్తి చేయాలని వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్ ఓ సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ. బూతు లెవల్ అధికారులు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ జాబితాను సక్రమంగా ప్రక్షాళన చేయాలన్నారు. డబల్ ఓటు పొందిన వారిని తీసివేయాలని. ఫోటో మార్పు దరఖాస్తులు తీసుకోవాలని .ఓటర్ కార్డులో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరి చేసేందుకు అధికారులు కృషిచేసి వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శులు. బిఎల్ఓ లు ఉన్నారు.

## బాలుర కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్




**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని బాలుర కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి పట్టణంలోని బాలుర కళాశాల సందర్శించి కళాశాలలో ఉన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుతుందని టాయిలెట్స్ ఉపయోగంలో లేవని అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న కళాశాల భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అనే విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి బాలుర కళాశాల నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత చిన్న తరహా పరిశ్రమలను సద్వినియోగం చేసుకోవాలి

**- పోమాల్‌లో సీతాఫల్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన న్యూఢిల్లీ చిన్న తరహా పరిశ్రమల అధికారి ఎన్ కే శర్మ**



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పోమాల గ్రామంలోసోమవారంనాడు పాలమూరు రైతుడెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సీతాఫల్ ప్రాసెసింగ్ నూతన యూనిట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎన్ కే శర్మన్యూఢిల్లీ చిన్నతరహా పరిశ్రమల అధికారి హాజరై నూతన యూనిట్ ప్రారంభించి తదనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి కల్పనలో బాగంగా చిన్నతరహా పరిశ్రమలు స్థాపనచేయాలనిఉన్నత విద్యాభ్యాసం తర్వాత స్వయం ఉపాధివైపుయువత రావాలని పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాది , పరిశ్రమలు స్థాపించేందుకు అనేక అవకాశాలున్నా యన్నారు సైంటిస్ట్ జిశ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ సీతాఫలం అనేక రుగ్మతలకు మందుగా పనిచేస్తుంద న్నారు ఈసీజన్లోసీతాఫలంగుజ్జును వేరుపరిచినిల్వచేసి అన్ సీజన్లోఅమ్మకాలు నిర్వహించడంద్వారా అధిక లాభాలు పొందవచ్చు అన్నారు రైతులుపొలాల్లోసీతాఫలం సాగు చేయాలని సూచించారు హార్టికల్చర్ జిల్లా అధికారిమహేందర్ రెడ్డి మాట్లాడుతూ సీతాఫలంసాగు చేసేందుకుహార్టికల్చర్ ద్వారాడ్రిప్ఇరిగేషన్ సౌకర్యాన్ని అందజేస్తామని చెప్పారు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధికారిచిన్నమ్మ తామస్ మాట్లాడుతూ పాలమూరు జిల్లా ప్రపంచంలోనే అత్యుత్తమ సీతాఫలానికి కేరాఫ్ అడ్రస్‌గా మారాలన్నారు పాలమూరు రైతు డెవలపర్ సొసైటీసీతాఫల్ ప్రాసెస్ యూనిట్ ప్రారంభించడాన్ని అభినందిస్తున్నామన్నారుభారతీయ కిసాన్ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు వినోద్ రావుమాట్లాడుతూ సంఘం యువతరాన్ని స్వయం ఉపాధి వైపు తీసుకు వెళ్లేందుకు స్వావలంబి భారత్ అభియాన్ కార్యక్రమాన్నిచేపట్టిందని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతంలోఅనేక పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందని ఉత్సాహవంతులైనయువకులు ముందుకు రావాలన్నారు రంగారెడ్డి జిల్లా పూర్వపు అధ్యక్షులు గడిగే గజేందర్ గౌడ్ మాట్లాడుతూసీతాఫలాన్ని ఫారెస్ట్ చట్టం నుంచి వేరుచేయాలని డిమాండ్ చేశారు సీతాఫలాన్ని ఫారెస్ట్ చట్టంలో చేర్చి రైతులను నష్టపరుస్తున్నట్లు ఆరోపించారు సీతాఫల ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన పాలమూరు రైతు డెవలప్మెంట్ సొసైటీకి మండలంలోని సీతాఫలాలను వాడుకునేందుకు స్వేచ్ఛని ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి కార్యదర్శి పప్పునరేందర్ రెడ్డి నవాబుపేట్ మండల అధ్యక్షులు జెట్టి రాములు కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల అదనపు గదులు ప్రారంభించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి







**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి ప్రాథమికోన్నత పాఠశాల అదనపు గదులను ప్రారంభించారు రాంకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు అంతకు ముందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే విద్య వైద్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని వివరించారు ఆరు గ్యారెంటీలో భాగంగా 500 కి గ్యాస్ సిలిండర్ నియామక పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రఘు యాదవ్ గ్రామ అధ్యక్షులు బుజ్జన్న యాదవ్ ఎంపీడీవో శంకర్ నాయక్ మాజీ జెడ్పిటిసి ఆర్ రాజేశ్వర్ రెడ్డి జిల్లా ప్రవీణ్ రెడ్డి నరేందర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పర్వతాలు యాదవ్ లోకేశ్వర్ రెడ్డి బాలేశ్వరమ్మ సోషల్ మీడియా కావలి చంద్రశేఖర్ తదితరులున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం - జిల్లా న్యాయమూర్తి కుష





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** హైకోర్టు ఆదేశానుసారం సోమవారం సాయంత్రం గద్వాల కోర్టు ఆవరణాలో "స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది కోర్టు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి కుష మాట్లాడూతూ.. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అదే విధంగా స్వచ్ఛత గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు పర్యావరణం, పరిశుభ్రతలను వివరించే ప్ల కార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి కుష, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ళ హైమ పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి. ఉదయ్ నాయక్, జిల్లా కోర్టు ఏవో. శ్రీనివాస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వీసు నిబంధనలు రూపొందించి పదోన్నతుల కేలండర్ అమలు చేయిస్తాం : గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయులకు సర్వీసు నిబంధనలు రూపొందించడానికి నిపుణులచే కార్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని సర్వీస్ రూల్స్ రూపొందించడంతో పాటు ప్రతి వేసవి సెలవులలో బదిలీలు, పదోన్నతుల కార్యక్రమాన్ని పూర్తి చేసి విద్యా సంవత్సరానికి ఆటంకం లేకుండా సజావుగా పాఠశాలలు నడవడానికి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సోమవారం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచందర్ రాథోడ్ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థను పట్టించుకోలేదని, కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే పాఠశాల విద్యావ్యవస్థ అభివృద్ధికి బదిలీలు, పదోన్నతులు, ఉచిత విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు చేపట్టి పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అనంతరం మహమ్మదాబాద్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఎన్నికలు నిర్వహించారు. మహమ్మదాబాద్ మండలం మరియు గండీడ్ మండల కార్యవర్గాలను ఎన్నుకున్నారు. మహమ్మదాబాద్ అధ్యక్షులుగా జయసూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గా అన్నపూర్ణ, మండల ఉపాధ్యక్షులుగా విశాల్ ఎన్నికయ్యారు. గండీడు మండల అధ్యక్షుడుగా జి. మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గా డి. సంజీవరెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు జయసూర్య, అన్నపూర్ణ, మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి మాట్లాడుతూ, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి స్ఫూర్తితో మండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతిసింగ్, రామచందర్ రాథోడ్, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, విశాల్, శ్రీనివాసులు, మండలంలోని ఉపాధ్యాయులు సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు క్యామమల్లయ్య



**వంగూరు మేజర్‌న్యూస్:** ఇటీవల బదిలీపై విచ్చేసిన నూతన తాసిల్దార్ మురళీమోహన్‌ను యూత్ కాంగ్రెస్ నాయకులు క్యామ మల్లయ్య మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా క్యామ మల్లయ్య మాట్లాడుతూ నిరు పేద రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని అదేవిధంగా రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా భూపత్రాలను సకాలంలో అందజేయాలని తాసిల్దారును కోరినట్లు తెలిపారు. మండలంలో తాసిల్దార్ ఉత్తమ సేవలందిస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

## సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. జడ్చర్ల పట్టణం అంబేద్కర్ కూడలి లోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు మున్సిపల్ కార్మికుల తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ స్వతంత్రం రాకపూర్వం బ్రిటిష్ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను తీసుకువస్తే స్వతంత్రం వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వాలు కార్మికులకు ఎనలేని నష్టం కలిగే చట్టాలను తీసుకు వచ్చిందన్నారు. కార్మిక వర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందన్నారు. పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసిందన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ వామ పక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్ లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి పూనుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్ లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయని, కొన్ని రాష్ట్రాల్లో అయితే అమలులోకి తెచ్చారని,ఈ చట్టాలు కార్మిక వర్గ హక్కులకు ఉరి తాళ్లుగా మారాయన్నారు. ఈ లేబర్ కోడ్లను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న బ్లాక్ పాటించాలన్న పిలుపులో భాగంగా జడ్చర్లలో బ్లాక్ డే నిర్వహించినట్టు తెలిపారు. ప్రాథమిక హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.కృష్ణ ,సాగర్, చెన్నకేశవులు, నర్సింలు, అరుణ్ కుమార్, యాదమ్మ, దేవమ్మ, ఇందిరా, చిన్నమ్మ, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం : ఉప్పల

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన చినవర్తి ఎరుకలి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం, మూడువేల నగదును తన అనుచరుల ద్వారా అందజేశారు, నియోజవర్గ పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం అందిస్తూ అండగా ఉంటున్నారని ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోణి గణేష్, ఇప్ప సాయిబాబు, శ్రీను, చిన్న సాయిలు, ఎల్లయ్య , మురళి ఉన్నారు.



## 29న మహబూబ్‌నగర్‌లో నంగారా భేరి లంబాడీల" మహా గర్జన"ను విజయవంతం చేద్దాం

### - ఎల్పీఎచ్‌ఎస్ జిల్లా అధ్యక్షులు రాము నాయక్ పిలుపు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని, మెట్టు గడ్డ , గిరిజన భవన్ లో సోమవారం లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు ముడావత్ రాము నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఈ యుగపు సూర్యుడు, బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ కళాభవన్ లో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నంగారా భేరి లంబాడీల " మహా గర్జన" నిర్వహిస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ముడావత్ రాము నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్, కార్యనిర్వహక అధ్యక్షులు యాదగిరి నాయక్ కోశాధికారి . డాక్య నాయక్ లు తెలిపారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా నుండి భారీ ర్యాలీ నిర్వహించి బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో భారీ మహా గర్జన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. లంబాడీల పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. స్వచ్ఛత హాయ్ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎర్రకుంట వద్ద గణేష్ నిమజ్జనం కారణంగా నెలకొన్న పారిశుద్ధ్యన్ని కార్మికులతో శుభ్రం చేయించారు, పబ్లిక్ టాయిలెట్స్ వద్ద పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించి టాయిలెట్స్ ను మనుగడ లోకి తెచ్చారు, పరిసరాలు పరిశు భ్రంగా ఉంటేనే ఈగలు, దోమలు దరికి చేరవని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, పారిశుధ్య కార్మికులు ఎక్కడ చెత్తాచెదారం లేకుండా పట్టణమంతా సుందరి కరంగా ఉండేలా చూడాలన్నారు, మున్సిపల్ లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు, ఆయన వెంట ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

## అచ్చంపేట గురుకుల ప్రిన్సిపాల్ అంజయ్యని సన్మానించిన నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్.



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** స్వేరోస్ నేతల ఆధ్వర్యంలో అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ అంజయ్యని మర్యాదకు పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా విస్డం లీగ్ రాష్ట్ర అధ్యక్షులు అరకంటి మల్లయ్య మాట్లాడుతూ రానున్న మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం జిల్లా వ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అంజయ్యకి తెలియజేయడం జరిగిందని,అచ్చంపేట గురుకుల పాఠశాల కళాశాల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, జాయింట్ సెక్రెటరీ మబ్బు రాము, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలి

### హెూప్ ఎన్జీఒ అధ్వర్యంలో అవగాహన సదస్సు



**మదనాపురంమేజర్ న్యూస్:** పురం మండలం కేంద్రంలోని అజ్జకొల్లు గ్రామంలో ఉన్నత పాఠశాల నందు హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాప్తి చెందకుండా, వాటి నుండి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తపడాలని హెూప్ ఎన్జీఓ సిబ్బంది శేఖర్ అన్నారు. సోమవారం నాడు స్వచ్ఛంద సంస్థ,తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ ముఖ్యంగా నాలుగు మార్గాల ద్వారా వస్తుందన్నారు.రక్త మార్పిడి, సూదులు, సిరంజీలు,తల్లి నుండి బిడ్డకు,అసంరక్షిత లైంగిక సంపర్కం ద్వారా ఏర్పడుతుందన్నారు. హెచ్ఐవి సోకిన వ్యక్తితో కండోమ్ లేకుండా పాల్గొనడం వల్ల వస్తుందన్నారు. వివాహం తరువాత జీవిత భాగస్వామితో మాత్రమే లైంగిక సంబంధం కలిగి ఉండాలని వెల్లడించారు. అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రదానోపద్యాయులు ఫరూక్ హుస్సేన్, సత్యనారాయణ గౌడ్, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది శేఖర్,కళావతి, పుష్పలత, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కాలనీకి చెందిన నల్లబోతుల గోపాల్(62) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూ డి మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షులు నాగ శేషు యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ నాయకులు చంద్రశేఖర్ వెంకటయ్య మేస్త్రి బాలయ్య యూత్ అధ్యక్షులు ఎండి బాల పీరు బాలయ్య పుల్లయ్య యాదవ్ వెంకటేష్ రవి నాయక్ తదితరులున్నారు.

## కోతుల బెడద నుండి కాపాడండి ప్రజావాణిలో పిర్యాదు చేసిన నాయకులు



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని కాంగ్రెస్ మండల నాయకులు అక్కల మహదేవన్ గౌడ్ తెలిపారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణిలో సోమవారం నాడు పిర్యాదు చేశారు.గ్రామంలో కోతులు విచ్చల విడివిగా తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు.పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల బ్యాగులను, బుక్కులను లాగుతూ తీసుకెళ్తున్నాయని సూచించారు.ఇండ్లలోకి చొరబడి ఆహారపదార్థాలను, నిత్యావసర వస్తువులను లాక్కెళ్లిపోతున్నాయని అవేదన వ్యక్త పరిచారు. వాటిని బెదిరించి తరిమేస్తుంటే కరవడానికి వచ్చి ఇబ్బందులు చేస్తున్నాయని,అనేక మంది పిలల్లను,పెద్దలను కూడా కరిచాయని వెల్లడించారు. అదికారులు తక్షణమే చొరవ చూపి కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని, అదేవిదంగా వాటిని పట్టుకెళ్ళే దిశగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఎండి ఖాజామైనద్దీన్, నాయకులు సత్యనారాయణ గౌడ్,చుక్క మాసన్న, గోపాల్, మన్యం, ఖాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం

### సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక బ్లాక్ డే



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఖండిస్తూ సోమవారం అమరచింత మున్సిపాలిటీలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక బ్లాక్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాగానే నాలుగు లేబర్ కోడులను అమలు చేసేందుకు ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆదానీలకు కట్టబెట్టి ప్రభుత్వ రంగ సంస్థలను దెబ్బతీసే విధంగా కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు. ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్, సిఐటియు నాయకులు బుచ్చన్న, వెంకటేష్, ఆసిరెడ్డి, ప్రేమ్ కుమార్, సునీల్, చిన్న, కాకి శ్రీను, టీవీ గోపి, రఘు, అక్బర్, నాగరాజు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న దేవరకద్ర ఎమ్మార్వో నీ సన్మానిచిన - కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం తహసిల్దార్ బాకారం శ్రీనివాస్. దేవరకద్ర మండలం నుండి నవపేట్ మండలం తాసిల్దార్ ఆఫీస్ కు బదిలీ కావడం వలన తహసిల్దార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో ఘనంగా సత్కరించన కోన రాజశేఖర్ .మరియు రాజు గౌడ్ కోన రాజశేఖర్ మాట్లాడుతూ దేవరకద్ర మండలానికి మరియు పట్టణానికి మీ సేవలు మరువలేనివని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ .నయాబ్ తాసిల్దార్ దీపిక . మరియు ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

## మృతులకు సంతాపం తెలిపి,ఆర్థిక సహాయం చేసిన: చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామానికి చెందిన తల్లి స్వాతి ,కూతురు అశ్విత ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ తో మరణించిన సంగతి తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి నాగరాల గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమర్శించడం జరిగింది. మృతులకు పూలమాలతో ఘనంగా నివాళులర్పించి వారికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సంఘటన తన హృదయాన్ని కదిలించిందని ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య,కుమ్మరి గోవిందు, శివనారాయణ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలి : తహసిల్దార్ పాండు నాయక్



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ప్రజలకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని తహసిల్దార్ పాండు నాయక్ సూచించారు. సోమవారం లింగాల తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని సూచించారు. రేషన్ షాపులో లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత డీలర్ల పై ఉందని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్లక్ష్యంగా విధులు నిర్వహించే డీలర్ల పై శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల డీలర్లు వాడకట్టు తిరుపతయ్య, పూరి రఘురాములు, అరవిందు, కరుణాకర్, పరమేశ్వర్ రెడ్డి, ఎల్లి,కంటి శ్రీనివాసులు, శేఖర, రాజు, రాములు, మల్లేష్ పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు భూ పరిశీలన



**కోయిలకొండ మెజర్ న్యూస్ :** మండలంలోని అంకిళ్ల గ్రామంలో నూతనంగా 33 / 11 కెవి సబ్ స్టేషన్ మంజూరు జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ అంకిల్ల కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం తాసిల్దార్ రాజా గణేష్. విద్యుత్ ఏయ్ రఘు సింగ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్. సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు భూ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ. అంకిళ్ల గ్రామానికి నూతనంగా సబ్టేషన్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డిసీనియర్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ,సాయిబన్న, గోవర్ధన్ రెడ్డి ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మూత్రశాలలు ఏర్పాటు చేయాలి



**వెల్దండ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోనీ మూత్రశాల లను వెంటనే అందుబాటులోకి తేవాలని సోమ వారం బిఆర్.ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు యాదగిరి. ప్రజావాణిలో భాగంగా. తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చాలామంది తమ తమ పనుల నిమిత్తం రోజువారీగా మండల కేంద్రానికి వచ్చే మహిళలు స్కూల్ కాలేజ్ విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగులు బాట సారులు. మూత్రశాలలు అందుబాటులో లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే సంబంధిత ఆర్టీసీ అధికారులు. లేదా అధికారులు స్పందించి మూత్రశాలలను అందుబాటులోకి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## నూతన కంట్రోల్ రూం ప్రారంభించిన విద్యుత్ శాఖ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** సదరస్ పవర్ డిస్ట్రిబ్యూషస్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చైర్మస్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖ్ ఆదేశాల మేరకు నారాయణపేట విధ్యుత్ శాఖ కార్యాలయంలో నూతన సర్కిల్ కంట్రోల్ రూమ్ సోమవారం ప్రారంభోత్సవం జరిగింది. విద్యుత్ అంతరాయాల సత్వర పరిష్కారానికి నారాయణపేట జిల్లా వినియోగదారులందరు తమ విద్యుత్ అంతరాయాల లోవోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు ఏ ఇతర సమస్యలకైన వినియోగదారులు కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 8985447537కు ఇరవై నాలుగు గంటలు సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఇ వి . ప్రభాకర్, డీ.ఈ ఆపరేషన్ బి.ఎల్. నర్సింహా రావు, డీ.ఈ.టి సి. హెచ్ . నందకిషోర్ , డీ.ఈ. ఎం %డ% పి టి.శ్రీనివాస్ ఇతర ఏ.డి.ఇలు, ఏ.ఇ లు , అకౌంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకం ద్వారా 500 గ్యాస్ సిలిండర్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే





**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు 500 కు గ్యాస్ సిలిండర్ పథకం కింద మహిళలకు ధ్రువపత్రాలు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం తోడ్పాడుటును అందిస్తుందన్నారు. అట్టడుగు వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి పర్చేందుకు సంక్షేమ పథకాలతో సీఎం రేవంతరెడ్డి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న రైతు రుణమాఫీ, కళ్యాణలక్ష్మీ చెక్కులు, సబ్సిడీ గ్యాస్ వంటి మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రజానికం అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదల కుటుంబాలకు కళ్యాణలక్ష్మి చెక్కులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా ప్రజలు ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. మహిళలకు చేయూతను ఇచ్చేందుకు సబ్సిడీలో వంట గ్యాస్ 500కే అందిస్తోందన్నారు. అంతేకాకుండా ,ఇచ్చినా హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని, మహిళలకు కూడా ఉచిత బస్సు ప్రయాణం తెలిసిన విషయమేనని అన్నారు బిఆర్ఎస్ నాయకులు మహిళలు బస్సులో సీట్లు దొరక్క కొట్టుకుంటున్నారని మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారు బస్సులు తక్కువ ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం కొత్త బస్సులను కొనుగోలు చేస్తుంది అని అన్నారు అక్టోబర్లో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబీమా చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లె పాగ ప్రశాంత్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటనారాయణ, ఎమ్మార్వో, ఎంపీడీవో,మండల ప్రెసిడెంట్ నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, టి సి నాగన్న యాదవ్, డైరెక్టర్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మహాలక్ష్మి పథకం లో భాగంగా 500 లకే గ్యాస్ సిలిండర్ పథకం కార్యక్రమం కు సంబంధించి కొత్తకోట మండల మరియు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంకు చెందిన లబ్ధిదారులకు అధికారులు, స్థానిక నాయకులతో కలసి ధ్రువీకరణ పత్రాలు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుకేశిని విశ్వేశ్వర్ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

### - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆదేశం



**నారాయణపేట మేజర్ న్యూస్:** ప్రతి సోమవారం రోజు ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 09 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి గారు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

## మద్యం దుకాణాన్ని మార్చాలని ప్రజావాణిలో ఫిర్యాదు

### - మద్యం దుకాణం ద్వారా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు - హెచ్ఆర్సి రేట్ ఇన్ఫర్మేషన్ జిల్లా అధ్యక్షుడు కడేపాగు అశోక్

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని మార్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో హెచ్ఆర్సీ రైతు ఇన్ఫర్మేషన్ జిల్లా అధ్యక్షుడు కాడేపాగు అశోక్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అమరచింత లో ఏర్పాటుచేసిన మద్యం దుకాణం వల్ల ప్రయాణికులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నావని ఆందోళన చెందారు. ప్రధాన రహదారి ఆత్మకూర్, అమరచింత వెళ్లే మార్గంలో రోడ్డు ప్రక్కన మద్యం దుకాణం ముందరనే మద్యం ప్రియులు వాహనాలను నిలిపి వేయడం ద్వారా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నామని ఆయన ఆందోళన చెందారు. ఆ మద్యం దుకాణం ముందరనే రోడ్డు ప్రమాదాలు కూడా జరిగి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నావని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు ప్రక్కన ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించేటట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అదనపు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కు ఫిర్యాదు చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనివ్వాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు శ్రీనివాస రావు, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757